
ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణ వేడుకలో తాళిబొట్టుకు నమస్కరిస్తున్న కిషన్‌రెడ్డి, చింతల


మధురానగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, సమితి సభ్యులు


హనుమాన్ దేవాలయంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



శ్రీ సీతారామచంద్రుల కల్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను తీసుకెళుతున్న వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సమితి వారు


జవహర్‌నగర్‌లో శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలను అందజేస్తున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్ దంపతులు


శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్


రహ్మత్‌నగర్ డివిజన్‌లో నిర్వహించిన వేడుకల్లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకులు వి.నవీన్‌యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి


ఎన్‌బీటీనగర్‌లో ఎంపీ కేకే, మేయర్ విజయలక్ష్మి దంపతుల పూజలు

వైభవంగా రాములోరి కల్యాణం

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎంపీ అభ్యర్థులు, పలు పార్టీల నాయకులు


సనత్‌నగర్ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు లింగంపల్లి నర్సింగరావు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

ఖైరతాబాద్, సనత్‌నగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా రాములోరి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వాడవాడల్లో వేడుకలను నిర్వహించారు. అన్నదానాలు చేశారు. ఆయా ప్రాంతాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ఎంపీ అభ్యర్థులు, పలు పార్టీల నాయకులు శ్రీరామనవమి వేడుకల్లో సీతారాముల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ, బంజారాహిల్స్, అమీర్‌పేట, పంజాగుట్ట, బేగంపేట, సనతర్‌నగర్, ఎర్రగడ్డ, బోరబండ, ఎస్పీఆర్‌హిల్స్, కార్మికనగర్ తదితర బస్తీలు, కాలనీల్లోని దేవాలయాలు, కమ్యూనిటీహాళ్లు భక్తులతో కిటకిటలాడాయి. రాములోరి కల్యాణాన్ని తిలకించారు.

(వెంగళరావునగర్/అమీర్‌పేట/బంజారాహిల్స్/యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి))


శ్రీరామ నవమి వేడుకలను మైహోమ్ అవతార్ గేటెడ్ కమ్యూనిటీలో ఘనంగా నిర్వహించారు. దాదాపు 4 వేలమంది పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. - హైదరాబాద్‌సిటీ


బంజారాహిల్స్‌లోని అయ్యప్ప దేవాలయంలో కల్యాణం తిలకిస్తున్న భక్తులు


ఖైరతాబాద్‌లో జరిగిన రాములోరి కల్యాణంలో కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి


ఫిల్మ్ నగర్‌లోని అయ్యప్ప దేవాలయంలో సీతారాముల కల్యాణం తిలకిస్తున్న భక్తులు


అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, సుబ్రమణ్యాశర్మ, అజయ్‌శర్మ, నరహరిశర్మ


బంజారాహిల్స్ రోడ్డు నంబర్14లో కోలాటం ఆడుతున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి


వెంగళరావునగర్ శ్రీషిరిడీసాయిరాం సంస్థానం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం


ఇందిరానగర్‌లో కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు


అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు

17 ఎంపీ స్థానాల్లో డీఎస్పీ పోటీ

బర్కత్‌పుర, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ 17 ఎంపీ స్థానాలలో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ వెల్లడించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గుండాటి నర్సింగ్‌రావు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ తమ పార్టీ అభ్యర్థులకు చెప్పుల గుర్తు కేటాయించిందన్నారు. బుధవారం బర్కత్‌పురలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 14 మంది అభ్యర్థుల తొలి జాబితాను ఆయన ప్రకటించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకే కోవకు చెందినవని, ఆ పార్టీలను ఓడించేందుకే ఎన్నికల బరిలో దిగుతున్నట్లు తెలిపారు.

మరిన్ని ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో బస్సుల సంఖ్య పెంచుకోవడమే లక్ష్యంగా ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. ఈ మధ్య అందుబాటులోకి తెచ్చిన 23 ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సుల్లో ఆక్యూపెన్సీ 80-90 శాతం నమోదవుతోంది. వీటికి ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో అదేతరహాలో విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి 125-150 బస్సులను అందుబాటులోకి తెచ్చే దిశగా ఆర్టీసీ ప్రయత్నిస్తోంది. ఎలక్ట్రిక్ బస్సులకు దేశవ్యాప్తంగా డిమాండ్ నెలకొనడంతో బస్సుల రాకలో కొంత జాప్యం జరుగుతోంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచేందుకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక దృష్టిసారిస్తోంది. 2024 డిసెంబర్ నాటికి 450 ఎలక్ట్రిక్ బస్సులు మరో 500కు పైగా డీజిల్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు టీఎస్ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

మతం పేరిట రాజకీయాలు సరికాదు

- మల్కాజిగిరి అభివృద్ధికి నాది బాధ్యత
- పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మైనంపల్లి

మల్కాజిగిరి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మతం పేరిట రాజకీయాలు మంచిది కాదని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పులను మళ్లీ చేయకుండా కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. అభ్యర్థి పట్నం సునీతారెడ్డితో కలిసి మల్కాజిగిరిలో పార్లమెంట్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిందని, సెక్రటేరియట్, యాదాద్రి దేవాలయం కట్టినంత మాత్రాన దీన్నే అభివృద్ధి అంటారా.. అని ప్రశ్నించారు. ఎంత ఖర్చుపెట్టాం.. ఎంత సంపాదించుకుందాం అన్నరీతిలో ప్రస్తుత రాజకీయాలు ఉన్నాయని, అలాంటి వాటికి కాంగ్రెస్ దూరమన్నారు. మల్కాజిగిరి నుంచి తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి లోక్‌సభలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డి హామీనిచ్చారు.

నగరంలో తమిళభవన్

ఈసమావేశంలో హైదరాబాద్ యునైటెడ్ తమిళ అసోసియేషన్ కాంగ్రెస్‌కు పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించింది. అసోసియేషన్ ప్రతినిధులు సాయికాంత్, వినయ్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తమిళులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, నగరంలో తమిళభవన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కొలను హన్మంత రెడ్డి, వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, బండి రమేష్, శోభారాణి, జ్యోత్స్నలతో పాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాన్ నంబర్ యాడ్ చేయాలంటూ ఆన్‌లైన్ మోసం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): పాన్‌కార్డు నంబర్ యాడ్ చేయాలంటూ ఆన్‌లైన్‌లో ఓ వ్యక్తి డబ్బును దోచారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రహ్మత్‌నగర్‌లో నివాసం ఉండే ఎం.రాకేష్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్నాడు. గతనెల అతనికి ఏపీకేయాప్ వాట్సప్‌కు వచ్చింది. అది ఓపెన్ చేయగానే పాన్ నంబర్ యాడ్‌చేయాలని సూచించింది. రాకేష్ పాన్ నెంబర్ యాడ్ చేయగానే అతని అకౌంట్ నుంచి రూ.66,782 డెబిట్ అయ్యాయి. దీంతో సైబర్ పోలీసులను ఆశ్రయించాడు. బుధవారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారును డ్యామేజ్ చేసి, మహిళను బెదిరించిన వ్యక్తిపై కేసు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కారును డ్యామేజ్ చేయటమే కాకుండా మహిళపై బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కార్మికనగర్‌లో నివాసం ఉంటున్న సీహెచ్.వెంకటరత్నం, బాలకృష్ణ దంపతులు తమ కారును ఇంటిముందు పార్కు చేశారు. మంగళవారం రాత్రి ఇంటిఎదురుగా ఉన్న జహీర్ మద్యంతాగి వెంకటరత్నం కారుపై దూకాడు. దీంతో కారు డ్యామేజ్ అయ్యింది. ఇదేమని ప్రశ్నించిన ఆమెపై దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో ఆందోళనకు గురైన వెంకటరత్నం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హిల్స్‌లో స్టోన్ బ్యాచ్

- వ్యాపార సముదాయాలపై రాళ్ల దాడి
- అద్దాలను ధ్వంసం చేసి పరారీ
- ఒక్కరోజే ఆరు కేసులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌లో జులాయిలు రెచ్చిపోయారు. రోడ్డు నెంబర్ 2లో సాయంత్రం 7-8 గంటల సమయంలో తిరుగుతూ వ్యాపార సముదాయాలపై రాళ్లు రువ్వి పారిపోతున్నారు. ఈ దాడి కారణంగా పెద్దశబ్దాలతో అద్దాలు పగిలిపోతుండటంతో వ్యాపారులతోపాటు వినియోగదారులు భయపడుతున్నారు. ఇలా సుమారు పది వ్యాపార సముదాయాలపై రాళ్లతో దాడిచేశారు. కొన్ని సముదాయాల్లో రెండు నుంచి మూడుసార్లు రాళ్లతో దాడి చేయడంతో వ్యాపారులు పోలీసులను ఆశ్రయించారు. ఈనెల 16న ఒక్క రోజే ఐదు కేసులు బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో నమోదయ్యాయి. ఓ కేసు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైంది. వారంక్రితం కూడా రెండు కేసులు నమోదయ్యాయి.


సినీమాక్స్‌లో పగిలిన అద్దాలు

- బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 2 సినీమ్యాక్స్(ఆర్‌కే) కాంప్లెక్స్‌లో గత నెల 21న గ్రౌండ్‌ఫ్లోర్‌లో అద్దాలు ఒక్కసారిగా పెద్దశబ్దంతో పగిలిపోయాయి. ఎండ వేడికి అయి ఉండొచ్చు అని పెద్దగా పట్టించుకోలేదు. అదే నెల 27న మొదటి అంతస్తులో అద్దాలు పగిలిపోయాయి. ఈనెల 8న మరోసారి గ్రౌండ్ ఫ్లోర్‌లో డిస్‌ప్లే అద్దాలు పగిలాయి. వరుస ఘటనలతో ఖంగుతిన్న నిర్వాహకులు.. పరిశీలించగా రాయి దొరికింది. ఎవరో ఉద్దేశ పూర్వకంగా దాడి చేసి, అద్దాలు పగులకొగొట్టారని తెలుసుకున్న కాంప్లెక్స్ మేనేజర్ సర్వేశ్వర్‌రెడ్డి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరికొన్ని ఘటనలు..

బంజారాహిల్స్ రోడ్డు నెంబర్2లోని వాన్‌హుస్సేన్ సంస్థపై గతనెల 20న, 21న రెండుమార్లు రాళ్లతో దాడులు చేశారు. ఈదాడిలో షోరూం ముందర డిస్‌ప్లే అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. రోడ్డునెంబర్4లో వైట్‌క్రో షోరూంపై గతనెల 20న సాయంత్రం 7 గంటలకు, రాత్రి 10 గంటలకు ఒకేరోజు రెండుసార్లు దాడులు జరిగాయి. గత నెల 27న కూడా ఇదే మాదిరి దాడి జరగడంతో అద్దాలు పగిలిపోయాయి. దీంతో పెద్దశబ్దం రావడంతో సిబ్బంది ప్రాణాలు అరచేతిలోపెట్టుకొని పరుగులు పెట్టారని బాధితులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రోడ్డు నెంబర్ 11లోని అండర్ ఆర్మర్ స్టోర్‌పై ఈనెల 5న రాయితో దాడిజరగడంతో వినియోగదారులు ఆందోళన చెంది వెనక్కి వెళ్లిపోయారని స్టోర్ మేనేజర్ మహ్మద్ అబ్రార్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

- రోడ్డు నెంబర్ 2లోని సూర్యసిల్క్ టెక్స్‌టైల్ షోరూంపై ఈనెల 4, 8న రెండు మార్లు దాడులు జరిగాయి. అద్దాలుపగిలిపోవడంతో రాయి వచ్చి స్టోర్ సిబ్బందిపై పడి, స్వల్పగాయం అయింది. రోడ్డు నెంబర్ 2లోని గాడ్‌ఫ్రే ఫిలిప్స్‌లో గతనెల 20న పది ఫీట్ల ఎత్తులో ఉన్న అద్దాలపై రాయి విసరడంతో అవి పగిలిపోయాయి. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతనెలలో కూడా బంజారాహిల్స్ పోలీసులకు ఇలాంటి ఘటనపై ఫిర్యాదు అందింది. ఇప్పటి వరకు సుమారు ఏడు కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా వరుస ఘటనలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఫిర్యాదులు వచ్చిన షోరూంల వద్ద ఉన్న సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు.

రెండు గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం

ఖైరతాబాద్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు గుర్తుతెలియని వ్యక్తుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారు. ఎఎస్‌ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం బంజారాహిల్స్ సాక్షి కార్యాలయం పక్కనున్న నెల్లూరు విందు భోజనం హోటల్ ఎదురుగా ఓ వ్యక్తి ఫుట్‌పాత్‌పై అపస్మారక స్థితిలో ఉన్నాడని 100 నెంబర్‌కు సమాచారం వచ్చింది. పోలీసులు వెళ్లి చూడడంతో అతను మృతి చెందాడని గుర్తించారు. వివరాల కోసం అంతటా వెతికినా లభించలేదు. దీంతో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి వయస్సు దాదాపు 45 సంవత్సరాలు ఉంటుంది. 5.6 అడుగుల ఎత్తులో చామనచాయరంగులో ఉన్నాడు. హాఫ్‌కలర్ ప్యాంట్, తెలుపు, నీలి రంగు టీషర్టు ధరించి ఉన్నాడని గుర్తిస్తే ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గానీ, ఏఎస్‌ఐ శ్రీరాములు (ఫోన్: 9912820552)ను సంప్రదించాలని కోరారు.

ఉస్మానియాలో మరొకరు..

ఈనెల 15న షాదన్ కళాశాల వద్ద ఫుట్‌పాత్‌పై ఓ గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు 108 సహాయంతో అతడిని ఉస్మానియా ఆస్పత్రికి చేర్చగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి చనిపోయాడు. సంబంధీకులు ఎవరూ రాకపోవడం, ఆచూకీ తెలియలేదు. దీంతో గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు. ఇతడి వయస్సు 60 సంత్సరాలు ఉంటుందని, ఏఎస్‌ఐ శ్రీరాములు తెలిపారు.

గడువు ముగిసిన వస్తువుల వినియోగం

శ్రీ బేవరేజెస్‌కు, బేబిలాన్ బార్ అండ్ కిచెన్‌కు నోటీసులు


తనిఖీలు నిర్వహిస్తోన్న టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లోని బేబిలాన్ బార్ అండ్ కిచెన్‌లో గడువు ముగిసిన పదార్థాలు, లేబుల్ లేని ఆల్కలైన్ వాటర్‌ను వినియోగిస్తున్నట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ టాస్క్‌ఫోర్స్ బృందం గుర్తించింది. బీఐఎస్ సర్టిఫికెట్, ఫుడ్ఎస్ఏఐ అనుమతి లేదని తేల్చారు. దీంతో గడువు ముగిసిన రూ.52వేల విలువైన పదార్థాలను సీజ్ చేసి యాజమాన్యానికి నోటీసులిచ్చారు. అనంతరం బేబిలాన్‌కు పదార్థాలు సరఫరా చేస్తోన్న జవహర్‌నగర్ చెన్నాపురంలోని శ్రీ బెవరేజెస్‌లో తనిఖీలు నిర్వహించిన అధికారులు నిబంధనలు అతిక్రమిస్తున్నట్లు గుర్తించారు. పలు పదార్థాల నమూనాలు సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు. శ్రీ బేవరేజెస్‌లో రూ.2.58 లక్షల విలువైన పదార్థాలు సీజ్‌చేసి.. నోటీసులు జారీ చేశారు. అనుమతులొచ్చే వరకూ వ్యాపారం నిర్వహించవద్దని వారికి సూచించారు.



శోభాయాత్ర రూట్‌లో పరిశీలిస్తున్న డీసీపీ ఆకాన్ష్ యాదవ్, ఏసీపీ రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సీతయ్య

హనుమాన్ శోభాయాత్ర మార్గాల పరిశీలన

చిక్కడపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపారు. ఈనెల 23న శోభాయాత్ర జరగనున్న ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లి, అశోక్‌నగర్, జవహర్‌నగర్ తదితర ప్రాంతాలను సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్స్‌యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్ పోలీసు సిబ్బందితో బుధవారం పరిశీలించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు

అల్వాల్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిని అల్వాల్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఎస్.ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. హస్మత్‌పేట్ ప్రాంతంలో అశోక్‌కుమార్ కిరాణ దుకాణం ముసుగులో మద్యం బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన పవిత్రన్ ఇంట్లో మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నాడు. దాంతోపాటు మచ్చబొల్లారం ప్రాంతానికి చెందిన పార్వతమ్మ కూడా కిరాణం దుకాణం నడుపుకుంటూ మద్యం విక్రయిస్తుంది. వీరందరికీ స్థానికంగా లైసెన్స్ ఉన్న మద్యం దుకాణాల నుంచి మద్యం సరఫరా అవుతుంది. ఈమేరకు సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం సాయంత్రం దాడులు నిర్వహించి రూ.50వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకుని, ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.

ఘనంగా రాజరాజేశ్వరి ఆలయ వార్షికోత్సవం

చిక్కడపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): బాపునగర్‌లో రాజరాజేశ్వరి దేవాలయ 40వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం భవానీ శంకర సమేత రాజరాజేశ్వరి దేవికి అభిషేకం, విశేషాలంకరణ, కుంకుమార్చన, మండపారాధనం, కలశస్థాపనం, లక్ష్మీగణపతి హోమం, రుద్రదేవి నవగ్రహాది మండప హోమాలు, గురుపాద పూజ, పసుపు దంపుడు, కొట్నం, భద్రకాళి అమ్మవారి కుంకుమార్చన, మహామంగళహారతి కార్యక్రమాలను ఆలయ అర్చకులు శివశ్రీ ఆనంద్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పారిపోయిన బాలికను జువెనైల్ హోం నిర్వాహకులకు అప్పగిస్తున్న పోలీసులు

పారిపోయిన బాలిక జువెనైల్ హోంకు అప్పగింత

బర్కత్‌పుర, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కాచిగూడలో బాలిక సదన్ (జువెనైల్ హోం) నుంచి పారిపోయిన బాలకను పోలీసులు పట్టుకొని సదన్ నిర్వాహకులకు అప్పగించారు. పాతబస్తీ మంగళ్‌హాట్‌కు చెందిన హనుమంతు కుమార్తె ప్రియగిరి(17) జువెనైల్ హోం నుంచి పారిపోయిన విషయం విదితమే. బాలిక కామాటిపురలో తల్లిదండ్రుల వద్ద ఉందని తెలుసుకున్న పోలీసులు మంగళవారం రాత్రి ఆమెను అదుపులోకి తీసుకొని బాలిక సదన్ నిర్వాహకులకు అప్పగించామని ఎస్‌ఐ నరేష్‌కుమార్ తెలిపారు.

కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని బీజేపీ మేనిఫెస్టోలో చేర్చాలి

ఆర్. కృష్ణయ్య డిమాండ్

రాంనగర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్‌లో బీసీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో 72 ప్రభుత్వ శాఖలు, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని పోరాటం చేస్తున్నా మోదీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిందని, బీజేపీ ఎందుకు ప్రకటించలేదని ఆయన ప్రశ్నించారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుపై బీజేపీ తమ వైఖరి స్పష్టం చేయాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించాలని, కేంద్రంలో ఉద్యోగాలలో బీసీలకు 27 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, బీసీ జనగణనపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.



మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా రాష్ట్ర భ్రత్ మహాయజ్ఞం

బర్కత్‌పుర, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ చప్పల్‌బజార్‌లో బుధవారం ఆర్యసమాజ్ మందిరం ఇసామియాబజార్ ఆధ్వర్యంలో రాష్ట్ర భ్రత్ మహాయజ్ఞం వైభవంగా నిర్వహించారు. రామరాజ్య స్థాపనే లక్ష్యంతో మహాయజ్ఞం జరిగింది. 250 మంది దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు. సవిత, మైత్రేయి, ధర్మవతుల ఆధ్వర్యంలో మహాయజ్ఞం నిర్వహించారు. యజ్ఞం అనంతరం శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వహించారు. ఇసామియాబజార్, చప్పల్‌బజార్, లింగంపల్లి చౌరస్తా, కాచిగూడ చౌరస్తా గుండా ఆర్యసమాజ్‌కు చేరుకుంది. మహాయజ్ఞంలో మహర్షి దయానంద సరస్వతి 200వ జయంతి ఉత్సవాల కేంద్ర కమిటీ సభ్యుడు డాక్టర్ ధర్మతేజ, ఆర్యసమాజ్ అధ్యక్షుడు ధర్మపాల్, విజయ్‌పాల్, అశ్వినియాదవ్, అజయ్‌పాల్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలు బుధవారం లష్కర్‌లో ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్‌లలోని కాలనీలు, బస్తీల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు జరుపుకున్నారు. వివిధ ఆలయాలు, మండపాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆబాలగోపాలం శ్రీరామ నవమి వేడుకలకు హాజరై, సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, శాసనసభ్యులు పద్మారావుగౌడ్, మర్రి రాజశేఖరరెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ, మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, సాద కేశవరెడ్డి, బాణుక నర్మద మల్లికార్జున్, మాజీ సభ్యులు కె.పాండుయాదవ్, లోకనాథం, పి.నళినీకిరణ్‌లతోపాటు ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని పూజలు జరిపారు. తిరుమలగిరి జయలక్ష్మి గార్డెన్స్‌లో సామల రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలు, సీతారాముల కల్యాణోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరై, పూజలు జరిపారు.

\- సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ బృందం (ఆంధ్రజ్యోతి)



మెట్టుగూడ శ్రీబాలాంజనేయస్వామి ఆలయంలో సీతారామచంద్ర కల్యాణోత్సవంలో టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపుశ్రీనివాసరావు, పద్మావతి దంపతులు, బీఆర్ఎస్ నాయుకుడు కరాటేరాజు తదితరులు



చిలకలగూడ బాలాంజనేయస్వామి ఆలయంలో జరిగిన కల్యాణోత్సవంలో కార్పొరేటర్ సామల హేమ, ఆలయచైర్మన్ నాగులూరి సాయిబాబా తదితరులు

కనులపండువగా సీతారాముల కల్యాణం



అంబర్‌నగర్ ఆంజనేయవరప్రసాదలింగేశ్వర మార్కండేయ ఆలయంలో సీతారాముల కల్యాణం



బొల్లారంలో సీతారామ స్వామి కల్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత తదితరులు



వారాసిగూడలో నేనుసైతం అంటూ చిన్న సైకిల్‌పై శ్రీరాముడిని జెండాతో సంవత్సరం బాలుడు వ్రిశాంక్



బౌద్ధనగర్‌లో జరిగిన కల్యాణోత్సవంలో కార్పొరేటర్ కందిశైలజ, మాజీ కార్పొరేటర్ కందినారాయణ



బాపునగర్‌లో అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు



బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో సీతారాముల కల్యాణంలో అనిల్ కుమార్ గౌడ్, రంగాచార్యులు



లాల్‌బజార్‌లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీగణేష్ ప్రత్యేక పూజలు



జనరల్ బజార్ కంచరిబజార్‌లో నిర్వహించిన శ్రీసీతారామ చంద్రుల శోభా యాత్రలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



కల్యాణ మహోత్సవ వేడుకల్లో బీజేపీ అభ్యర్థి వంశీతిలక్, ప్రముఖులు



తార్నాక, లాలాపేట్‌లోని పలు సీతారాముల కల్యాణ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తున్న జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి



తార్నాకలోని గోకుల్‌నగర్‌లో సీతారాముల కల్యాణ మహోత్సవంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకా చంద్రారెడ్డి దంపతులు



అడ్డదిడ్డంగా ఉన్న డివైడర్‌ను సరిచేస్తున్న పోలీసులు



వాహనాలను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

డివైడర్‌ను సరిచేసి... వాహనాలను తనిఖీ చేసి..

తిరుమలగిరి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలు జరగకుండా తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు నడుం బిగించారు. బుధవారం ఇన్‌స్పెక్టర్ మధుబాబు ఆదేశాల మేరకు తిరుమలగిరి చౌరస్తాలో అడ్డదిడ్డంగా ఉన్న డివైడర్‌ను సరిచేశారు. రోడ్డులోని గుంతలను పూడ్చివేశారు. సురేష్‌గౌడ్, సూరజ్, మహేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు బుధవారం లాల్‌బజార్‌లోని రక్షణ శాఖ ప్రాంతంలోని కేంద్రీయ విద్యాలయ వద్ద వాహనాల తనిఖీ చేశారు. లైసెన్సు, ఆర్సీ బుక్‌లను పరిశీలించారు. ఎస్ఐ శ్రీకాంత్. సిబ్బంది పాల్గొన్నారు

కంటోన్మెంట్‌లో సీటు రావటం ఆనందదాయకం

- **శ్రీకిషన్‌మాదిగ**

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మాదిగలకు ముప్పై సంవత్సరాల తర్వాత కంటోన్మెంట్‌లో సీటు రావటం ఆనందదాయకమని, అది బీజేపీతోనే సాధ్యమైందని కంటోన్మెంట్ మాదిగ రిజర్వేషన్‌పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాయకుడు శ్రీకిషన్‌మాదిగ అన్నారు. కంటోన్మెంట్ ఉపఎన్నికల నేపథ్యంలో కంటోన్మెంట్ టికెట్‌ను మాదిగలకు కేటాయించాలని గతకొంతకాలంగా కంటోన్మెంట్‌లో మాదిగ సంఘాలు ఏకమై ఉద్యమించాయి. ఈ క్రమంలో మాదిగ సంఘాల డిమాండ్‌ను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు వారి డిమాండ్లను విస్మరిస్తూ మాలవర్గానికి చెందిన నాయకులకు టికెట్ కేటాయించటం జరిగింది. ఈ నేపథ్యంలో మాదిగల డిమాండ్లు, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న బీజేపీ పార్టీ మాత్రం మాదగ సామాజిక వర్గానికి చెందిన వంశతిలక్‌కు మంగళవారం టికెట్‌ను కేటాయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజిత్, కల్యాణ్, రొట్టెల సునీల్, మధుకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జీకే కాలనీ సాయిబాబా దేవాలయం వద్ద బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఏఎస్‌రావ్‌నగర్, చారిటబుల్ ట్రస్టు, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పది మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కంతేటి విజయ్‌కుమార్, పీపుల్స్ ట్రస్టు చైర్మన్ చనమోలు వరప్రసాదు, కార్యదర్శి ఉదయభాస్కర్ సభ్యులు శ్రీదేవి, సరేష్‌కుమార్, నరేష్, రవికుమార్, సూర్యదేవర సంజన, ఆదిత్య, అంకేష్ ఇతర సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తున్న డాక్టర్ విశారదన్ మహారాజ్

17 ఎంపీ స్థానాల్లో ధర్మసమాజ్ పార్టీ పోటీ

- **14 మంది అభ్యర్థుల జాబితా విడుదల**
- **కంటోన్మెంట్ ఉప ఎన్నిక బరిలో నర్సింగ్‌రావు**

బర్కత్‌పుర, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ 17 ఎంపీ స్థానాలలో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ వెల్లడించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గుండాటి నర్సింగ్‌రావు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ తమ పార్టీ అభ్యర్థులకు చెప్పుల గుర్తు కేటాయించిందన్నారు. బుధవారం బర్కత్‌పురలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 14 మంది అభ్యర్థుల తొలి జాబితాను ఆయన ప్రకటించారు. అగ్రవర్ణ పాలకులను చెప్పులతో గ్రామాల నుంచి తరిమికొడతామని ఆయన హెచ్చరించారు.

బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకే కోవకు చెందినవని, ఆ పార్టీలను ఓడించేందుకే ఎన్నికలబరిలో దిగుతున్నట్లు తెలిపారు. మిగతా మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామన్నారు. సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, అన్నెల లక్ష్మణ్, కేడల ప్రసాద్, హరీష్‌గౌడ్, రాఘవేంద్ర ముదిరాజ్, వినోద్‌యాదవ్ పాల్గొన్నారు.

అందుబాటులోకి మరిన్ని ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులు

- **2024 డిసెంబర్ నాటికి వెయ్యి**
- **చర్యలు తీసుకుంటున్న అధికారులు**

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో బస్సుల సంఖ్య పెంచుకోవడమే లక్ష్యంగా ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. ఈ మధ్య అందుబాటులోకి తెచ్చిన 23 ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ 80-90 శాతం నమోదవుతోంది. వీటికి ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో అదే తరహాలో విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి 125-150 బస్సులను అందుబాటులోకి తెచ్చే దిశగా ఆర్టీసీ ప్రయత్నాలు చేస్తుంది. ఎలక్ట్రిక్ బస్సులకు దేశవ్యాప్తంగా డిమాండ్ నెలకొనడంతో బస్సుల రాకలో కొంత జాప్యం జరుగుతుందని ఆర్టీసీకి చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణంతో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. మహాలక్ష్మి పథకానికి ముందు సిటీబస్సుల్లో రోజుకు ఐదులక్షల మంది మహిళలు ప్రయాణాలు సాగిస్తే మహాలక్ష్మి ఉచిత పథకంతో రోజువారీ మహిళా ప్రయాణికుల సంఖ్య 11 లక్షలకు పెరిగింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచేందుకు ఉన్న అవకాశాలపై టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక దృష్టిసారించిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. 2019కి ముందు గ్రేటర్‌జోన్‌లో ఆర్టీసీ 3,800 బస్సులు నడుపుతూ, రోజుకు 33లక్షల మంది ప్రయాణికులకు సేవలందించింది. ప్రస్తుతం 2,661 బస్సులతో రోజుకు 21లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తోంది. 2024 డిసెంబర్ నాటికి 450 ఎలక్ట్రిక్ బస్సులు మరో 500కుపైగా డీజిల్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు టీఎస్‌ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

ఎలక్ట్రిక్ బస్సులు పెంచుకుంటే డీజిల్ ఖర్చుల భారం తగ్గడంతోపాటు ఆదాయం పెరుగుతుందని ఆర్టీసీ ఉన్నతాధికారులు చెబుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మైనంపల్లి, అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి

మతం పేరిట రాజకీయాలు సరికాదు

- **మల్కాజిగిరి అభివృద్ధికి నాది బాధ్యత**
- **పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మైనంపల్లి**

మల్కాజిగిరి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మతం పేరిట రాజకీయాలు మంచిది కాదని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పులను మళ్లీ చేయకుండా కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. అభ్యర్థి పట్నం సునీతారెడ్డితో కలిసి మల్కాజిగిరిలో పార్లమెంట్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిందని, సెక్రటేరియట్, యాదాద్రి దేవాలయం కట్టినంత మాత్రాన దీన్నే అభివృద్ధి అంటారా.. అని ప్రశ్నించారు. ఎంత ఖర్చుపెట్టాం.. ఎంత సంపాదించుకుందాం అన్నరీతిలో ప్రస్తుత రాజకీయాలు ఉన్నాయని, అలాంటి వాటికి కాంగ్రెస్ దూరమన్నారు. మల్కాజిగిరి నుంచి తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి లోక్‌సభలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డి హామీనిచ్చారు.

నగరంలో తమిళభవన్

ఈసమావేశంలో హైదరాబాద్ యునైటెడ్ తమిళ అసోసియేషన్ కాంగ్రెస్‌కు పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించింది. అసోసియేషన్ ప్రతినిధులు సాయికాంత్, వినయ్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తమిళులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, నగరంలో తమిళభవన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కొలను హన్మంతరెడ్డి, వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, బండి రమేష్, శోభారాణి, జ్యోత్స్నలతో పాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ఉప ఎన్నికకు అధికార యంత్రాంగం సిద్ధం

- **నేటి నుంచి నామినేషన్ల దాఖలు**

సికింద్రాబాద్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికను సాఫీగా, సమర్థవంతంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికలతోపాటు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఏకైక ఉప ఎన్నిక కావడంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికను అధికార యంత్రాంగం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గడిచిన ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతాన్ని పెంచడానికి యత్నిస్తున్నట్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.మధుకర్ నాయక్ వెల్లడించారు. మే 13వ తేదీన జరగనున్న ఉప ఎన్నిక ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలను బుధవారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా ఆర్.ఎస్. చంద్రావతి, బి.పాల్‌సింగ్, ఎం.దేవేందర్, ఎస్.అశోక్ కుమార్‌లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

కంటోన్మెంట్ ఉప ఎన్నికకు సంబంధించిన నామినేషన్లను ఈనెల 18వ తేదీ ఉదయం 11గంటల నుంచి స్వీకరించనున్నారు. ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాంబర్‌లో అభ్యర్థులుగాని, వారి తరఫునగాని నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంటుంది.



మీడియాతో మాట్లాడుతున్న కంటోన్మెంట్ రిటర్నింగ్ అధికారి డి.మధుకర్ నాయక్

26వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 29వ తేదీలోపు నామినేషన్ల ఉప సంహరణ ఉంటుంది. మే 13వ తేదీ ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన సికింద్రాబాద్ వెస్లీ కళాశాలలో జరుగుతుంది.

స్వల్పంగా పెరిగిన ఓటర్లు

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో 2,50,717 మంది ఓటర్లు ఉండగా, తాజా ఉప ఎన్నికల్లో స్వల్పంగా ఓటర్ల సంఖ్య పెరిగింది. మొత్తం ఓటర్ల సంఖ్య 2,51,425 మంది ఉండగా, వారిలో పురుషులు 1,25,735, మహిళలు 1,25,627 మంది. ఇతరులు 8 మంది. కాగా సర్వీసు ఓటర్లు 55 మంది ఉన్నారు. 113 భవనాల్లో 232 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 2,500 మంది వరకు పోలింగ్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల నిర్వహణపై ఈపాటికే అధికారులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణను పూర్తిచేశారు. 89సంవత్సరాలకుపై బడిన వారికి, వికలాంగుల సౌకర్యార్థం ఇంటికే వెళ్లి ఓటు తీసుకునే సదుపాయానికి సన్నాహాలు పూర్తిచేశారు. 89సంవత్సరాలకు పైబడిన వారు 2,500 మంది ఉన్నారు. పోస్టల్ బ్యాలెట్‌పై కూడా అధికారులు, సిబ్బందికి ఈపాటికే శిక్షణనిచ్చారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీరు తదితర సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్టు మధుకర్ నాయక్ వెల్లడించారు. గడిచిన ఎన్నికల్లో 49 శాతం పోలింగ్ నమోదైందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ ఉప ఎన్నికలో పోలింగ్ శాతాన్ని పెంచడానికి తగిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

కఠినంగా ఎన్నికల కోడ్ అమలు

ఎన్నికల కోడ్‌ను కఠినంగా అమలు చేయనున్నట్టు మధుకర్ నాయక్ తెలిపారు. జూన్ 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, రాజకీయ పార్టీలుగాని, అభ్యర్థులుగాని కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నట్టు గమనిస్తే ప్రజలు తమకు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. కాగా ఆశా వర్కర్లు, ఆర్పీలు, రేషన్ డీలర్లు రాజకీయ పార్టీలకు మద్దతుగా, ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్టు వెలువడుతున్న ఫిర్యాదులపై ఆయన స్పందించారు. గతంలో కూడా కొందరు ఇలా వ్యవహరిస్తున్నట్టు ఫిర్యాదు అందితే వారిని విధుల్లోంచి తొలగించినట్టు తెలిపారు. ఉప ఎన్నికలో కూడా వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్టు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కరీంనగర్, నిజామాబాద్ నుంచి డీబీపీ అభ్యర్థుల పోటీ

కవాడిగూడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ (డీబీపీ) తరఫున కరీంనగర్, నిజామాబాద్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థులకు బీ ఫామ్‌లు అందజేసినట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కరీంనగర్ నుంచి మాతంగి హనుమయ్య, నిజామాబాద్ నుంచి గోలి నరేష్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించి వారికి బీ ఫారాలు అందజేశారు. ప్రజలు దళిత బహుజన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.రాజు, నక్కా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.